www.prajasakti.com

# ప్రజాశక్తి

శనివారం 19 అక్టోబర్ 2024

5

కాకినాడ

## ఆదిత్యలో యుఎస్‌ఎ ఎడ్యుకేషన్ ఫెయిర్

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య విశ్వవిద్యాలయంలో యూఎస్‌ఎ ఎడ్యుకేషన్ ఫెయిర్ -2024 శుక్రవారం విజయవంతంగా జరిగింది. అమెరికన్ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ ఫెయిర్‌కు విద్యార్థులు, విద్యావేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉన్నత విద్యా రుణాలపై వివిధ బ్యాంకులకు చెందిన అధికారులతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆదిత్య యూనివర్శిటీ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి మాట్లాడుతూ విదేశీ విద్య అభ్యసించాలని విద్యార్థులకు అవగాహన కొరకు ఈ ఫెయిర్ నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎంబి.శ్రీనివాస్, ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రమేష్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్ డాక్టర్ పివిఎస్.రంజిత్ పాల్గొన్నారు.

# అడుగడుగునా గోతులే..!

- ప్రాణాలు పోతున్నా పట్టింపు లేదు
- కెనాల్ రోడ్డులో ప్రయాణం ప్రమాదకరం
- చోద్యం చూస్తున్న పాలకులు, అధికారులు

సామర్లకోట వద్ద కెనాల్ రహదారిలో గోతులు

ప్రజాశక్తి - సామర్లకోట

'అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోపే రోడ్లన్నింటినీ అభివృద్ధి చేస్తాం. గోతుల్లో పడి ఏ ఒక్క ప్రాణం గాల్లో కలిసిపోకూడదు' అని జనసేన పార్టీ అధినేత, నేటి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సామర్లకోట ఎన్నికల ప్రచార సభలో ప్రకటించారు. ఇదే రీతిలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సైతం రాష్ట్రంలో రోడ్ల దుస్థితిపైనా, వైసిపి నిర్వాకాన్ని ఎండగట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 5 నెలలు కావస్తుంది. అయినా రోడ్ల దుస్థితిపై నాడు ఇచ్చిన హామీలు నేటికీ ఆచరణలోకి రావడం లేదు.

ఉభయగోదావరి జిల్లాలకు ముఖ్య పట్టణం కాకినాడకు వెళ్లాలంటే ప్రయాణం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిందే. రోడ్డుతో పాటు పెద్ద పెద్ద గోతులు ఏర్పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎందరో ప్రయాణికులు ప్రాణాలు పోగొట్టుకోవడం పరిపాటిగా మారింది. సామర్లకోట - కాకినాడ ప్రధాన రహదారి పరిస్థితి అధ్వాన్నంగా మారింది. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో సామర్లకోట పట్టణం ఉంది. ప్రతిరోజు జిల్లాస్థాయి అధికారులు జిల్లాలోని ప్రధాన నియోజక వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు ఇదే రహదారి గుండా ప్రయాణాలు సాగించాల్సిన అవసరం ఉంది. అలాగే ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాలకు ప్రధానమైన కాకినాడ సామాన్య ఆసుపత్రికి తగ్గడానికి ఈ రోడ్డునే మూడు జిల్లాల ప్రజలు వినియోగిస్తుంటారు. దానికి మించి వేలాది వాహనాలు, ప్రయాణికులు వారి అవసరాలకై ఈ రహదారుల మీదుగానే ప్రయాణాలు సాగిస్తున్నారు. అయితే అడుగడుగునా గోతులతో నిండుకున్న ఇక్కడి రహదారులు మృత్యు కుహరాలుగా మారుతున్నాయి. ప్రతీ రోజు ఏదో ఒక ప్రమాదం చోటుచేసుకోవడం నిత్యకృత్యం. ఈ ప్రమాదాల్లో విలువైన ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నా ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదు. రహదారుల నిర్మాణం జరగక పోవడంతో ప్రయాణీకులకు ఇబ్బందులు తప్పడం లేదు. కారులో వెళ్లినా, ద్విచక్ర వాహనాలపై వెళ్లినా తరచూ పలువురిని మృత్యువు కబలిస్తోంది. అనేక మంది క్షతగాత్రులవుతున్నారు. బాధితుల ఆర్తనాదాలు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినిపించడం లేదు. ప్రభుత్వాలు మారుతున్నా ఏళ్ళ తరబడి ప్రధాన రహదారుల పరిస్థితి ఇలా ఉండటంతో రోడ్లపై ప్రయాణాలు చేయాలంటే ప్రయాణికులు బెంబేలెత్తిపోతున్నారు. తాజాగా ఆదివారం మోటారు సైకిల్ గోతిలో పడి ఒక మహిళా మృత్యువాత పడింది. అలాగే సోమవారం మధ్యాహ్నం ఒక శుభకార్యానికి వెళుతున్న ఆటో గోతుల కారణంగా బోల్తా పడగా పలువురు మహిళలు తీవ్ర గాయాల పాలయ్యారు. ఇలాంటి దృశ్యాలను చూస్తున్న ప్రజలు అయ్యోపాపం అనడం తప్ప ఏం చేయలేని పరిస్థితి నెలకొంటోంది. ఒక్క కాకినాడ రహదారి మాత్రమే కాదు సామర్లకోట నుంచి ద్వారపూడి వెళ్లే ప్రధాన రహదారి, సామర్లకోట పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి ఆనుకుని రైల్వే గూడ్స్ షెడ్ వెళ్లేదారి మాండవ్య నారాయణ స్వామి ఆలయ రహదారి అత్యంత ప్రమాదకరంగా మారాయి. రాత్రి, పగలు అనే తేడా లేకుండా తరచూ ఈ రహదారులు రక్తసిక్తంగా మారుతున్నా అధికారులు రోడ్లు బాగుచేసే విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు. రోడ్ల శిధిలం అవ్వడంతో కాకినాడ రోడ్లో ట్రాఫిక్‌కు అంతరాయం సాధారణంగా మారింది. ప్రధానంగా వికె.రాయపురం జంక్షన్, మాధవపట్నం జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్య మరింత జటిలంగా మారింది. నిర్లక్ష్యానికి ఖరీదుగా నిండు ప్రాణాలు బలైపోతున్నాయి. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం, జిల్లా స్థాయి అధికారులు ఒక్కసారి రహదారుల దుస్థితిపై ఆలోచన చేయాల్సివుంది. ఎన్నికల ముందు రోడ్ల అభివృద్ధిపై నేతలు ఇచ్చిన హామీను తక్షణమే అమలు చేసి ప్రజల ప్రాణాలను కాపాడి, సురక్షితమైన ప్రయాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

## జన సురక్ష పథకంలో భాగస్వామ్యం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జన సురక్ష పథకంలో అర్హులైన వారిని భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ షాన్ మోహన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం వివరాల గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలైన పిఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పిఎం సురక్ష బీమా యోజన పథకాలపై ఈ నెల 15వ తేదీ నుంచి జనవరి 15వ తేదీ వరకు జన సురక్ష పేరిట పంచాయతీలో అవగాహన నమోదు కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలన్నారు. ఏడాదికి కేవలం రూ.436 ప్రీమియంతో జీవిత బీమా, 20 రూపాయల ప్రీమియంతో ప్రమాద బీమాల కింద రూ.2 లక్షల ఇన్యూరెన్స్ కవర్‌ను నమోదు చేసుకున్న వారికి ఈ పథకాలు వర్తిస్తాయన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు జీవన్ జ్యోతి బీమా యోజనలో 9 కోట్ల 29 లక్షల మంది, సురక్షా బీమా యోజనలో 32 కోట్ల 7 లక్షల మంది నమోదు పొందారని, అత్యంత ప్రయోజన దాయకమైన ఈ పథకాలలో గ్రామీణ ప్రజలు మరింత ఎక్కువ సంఖ్యలో చేరి లబ్ది పొందేలా అవగాహన, చైతన్యం పెంపొందించాలన్నారు. రానున్న 3 నెలల పాటు జన సురక్ష కార్యక్రమాలను జిల్లాలో గ్రామ స్థాయిలో ముమ్మరంగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని బ్యాంకులు, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలతో పాటు గ్రామ స్థాయిలో సేవ వ్యవస్థ కలిగిన వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య తదితర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ భావన, ఎల్‌డిఎం ప్రసాద్, హౌసింగ్ పీడీ ఎన్‌వివి.సత్యనారాయణ, జడ్‌పి సిఇఒ పాల్గొన్నారు.

## ఎల్ఐసి కార్యాలయం వద్ద ఏజెంట్ల ధర్నా

ఎల్ఐసి కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఏజెంట్లు

ప్రజాశక్తి - పెద్దాపురం

కొత్త పాలసీలపై ఏజెంట్స్ కమీషన్‌లో కోత విధించడాన్ని నిరసిస్తూ ఎల్ఐసి ఏజెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఎల్ఐసి బ్రాంచ్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పాన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏజెంట్స్ కమిషన్‌పై కోత విధించటం అన్యాయమన్నారు. అల్ప ఆదాయ వర్గాల వారిని దృష్టిలో పెట్టుకుని రూ.లక్ష పాలసీలను కొనసాగించాలన్నారు. ఏజెంట్స్ కమీషన్‌పై తీసుకున్న క్లాబక్ విధానాన్ని రద్దు చేయాలని, పాలసీలపై జిఎస్‌టిని రద్దు చేయాలని, బోనస్ పెంచాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్స్ యూనియన్ కార్యదర్శి గొండేల జగదీశ్వరరావు, కోశాధికారి బిఎన్ఆర్.శాస్త్రి, ఉపాధ్యక్షులు కొండపల్లి అర్జున రావు, సామిరెడ్డి గోపి, సహాయ కార్యదర్శులు వాసంశెట్టి గంగ, భానుమతి, ఇసి సభ్యులు పాల్గొన్నారు.

## ముదునూరిని కలిసిన యనమల కృష్ణుడు

ముదునూరితో మాట్లాడుతున్న యనమల కృష్ణుడు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వైసిపిలో చేరిన ముదునూరి మురళీ కృష్ణంరాజును ధర్మవరంలోని ఆయన నివాసంలో శుక్రవారం వైసిపి నాయకుడు యన మల కృష్ణుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణుడు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వరుపుల సుబ్బారావుతో కలిసి నియోజక వర్గంలో పార్టీ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కూటమి నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యారని, మద్యం మీద ఉన్న ఆసక్తి హామీలపై లేదని ఎద్దేవా చేశారు. ఇసుక విధానంపై ప్రభుత్వానికి ఇప్పటికి స్పష్టత లేదన్నారు. కృష్ణంరాజును నియోజకవర్గానికి చెందిన వైసిపి నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పల్నాటి శేషగిరిరావు, దడాల సతీష్, కొండపల్లి అప్పారావు పాల్గొన్నారు.

## గృహాల మధ్య బ్రాందీ షాపు తొలగించాలి

బ్రాంది షాపు వద్ద ధర్నా చేస్తున్న ప్రజలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఉప్పాడ గాంధీ బొమ్మ సెంటర్ గృహాల మధ్యలో నూతనంగా పెట్టిన మద్యం షాపును తక్షణమే తొలగించాలని ఐద్వా, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉప్పాడ గాంధీ బొమ్మ సెంటర్లో ఐద్వా, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహిళలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్. రమణి మాట్లాడుతూ గత ప్రభుత్వంపై విసిగి చెందిన మహిళలు కూటమి ప్రభుత్వం మంచి పరిపాలన అందిస్తుందని ఆశించారని, కానీ నూతన మద్యం పాలసీ తీసుకొచ్చి మద్యం షాపులను గృహాల మధ్య ఏర్పాటు చేయడం దారుణమన్నారు. డిప్యూటీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో గృహాల మధ్య మద్యం షాపులను ఏర్పాటు చేయడం శోచనీయమన్నారు. తక్షణమే గృహాల మధ్యలో మద్యం షాపుని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారు సంఘం నాయకులు యు.సత్యనారాయణ, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సింహాచలం, స్థానిక మహిళలు పైడమ్మ, అనసూయమ్మ, దుర్గ, వరలక్ష్మి, ఎల్లారావు, శ్రీను పాల్గొన్నారు.

## ఐఆర్‌టిఎస్ అధికారి రవిబాబు మృతి

మంచాల రవిబాబు

ప్రజాశక్తి - కాకినాడ

పూర్వ ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమ నేత, ఐఆర్‌టిఎస్ కేడర్ ఉన్నతాధికారి మంచాల రవిబాబు గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో అస్తమించారు. వ్యవసాయం మీద మక్కువతో, గ్రామీణ అభివృద్ధిపై ఆసక్తితో హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్‌డిలో డిప్యూటేషన్ మీద చాలా కాలం పని చేశారు. గత కొంతకాలం గా అనేక ధార పేరుతో సామాజిక ఆర్థిక సాంస్కృతిక అంశా లపై ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మేధావులతో ఉపన్యాసాలు నిర్వహించారు. గత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతూ చనిపో యారు. ఆయన కోరికపై కుటుంబసభ్యులు పార్థివ దేహాన్ని శుక్రవారంఉస్మానియా ఆసుపత్రికి వైద్య పరిశోధనల నిమిత్తం అప్పగించారు. కాకినాడ జెఎన్‌టియులో ఇంజనీ రింగ్ చదువుతూ 1979 కాలంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శిగా పనిచేశారు. నగరంలో, జిల్లాలోనూ విద్యార్థి సమస్యలపై జరిగిన అనేక పోరాటాలకు నాయకత్వం వహిం చారు. ఇటీవలి కాకినాడలో జరిగిన ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో అనేక విలువైన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఎంతో విలువైన జీవితాన్ని ప్రగతిశీల కార్యాలకు వినియోగించే అవకాశాలు ఉన్నా ఆకస్మికంగా అనారోగ్యంతో దూరం కావడం దురదృష్టకరమని ఆయన సన్నిహితులు ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖలో ప్రజా వైద్యశాల నిర్వహిస్తున్న డాక్టర్ రమేష్‌కుమార్‌కు రవిబాబు సోదరుడు. ఆయన మృతి పట్ల వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు సంతాపం ప్రకటించాయి. కాకినాడలో వచ్చే ఆదివారం ఉదయం సంస్మరణ సభ నిర్వహించాలని విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ నిర్ణయించింది.

# విద్యుత్ ఛార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

### విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నాల్లో సిపిఎం నేతల డిమాండ్

ప్రజాశక్తి - యంత్రాంగం

**విద్యుత్ ఛార్జీల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లావ్యాప్తంగా పలు కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలు జరిగాయి. సర్దుబాటు ఛార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారాలు వేయడం తగదని, తక్షణమే ఈ భారాలను తగ్గించాలని నేతలు డిమాండ్ చేశారు.**

కాకినాడ ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు ఎవి.నాగేశ్వరరావు

**కాకినాడ** నగరంలోని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎపిఇపిడిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు ఎవి.నాగేశ్వరరావు, జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ మాట్లాడారు. ప్రభుత్వం సర్దుబాటు ఛార్జీల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ వినియోగదారులపై రూ.8,114 కోట్ల భారాన్ని మోపిందని విమర్శించారు. కరెంట్ బిల్లులే కాకుండా ఫిక్స్, కస్టమర్, విద్యుత్ సుంకం, సర్దుబాటు, సర్ ఛార్జీల పేరుతో వినియోగదారులను పీల్చిపిప్పి చేస్తున్నారని, అసలు ఛార్జీల కంటే కొసరు ఛార్జీలు ఎక్కువయ్యాయని, గతంలో వాడుకున్న కరెంటుకు కూడా ఛార్జీలు చెల్లించాలని అనడం దారుణమన్నారు. విద్యుత్ రంగాన్ని అదాని తదితర బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని వారు విమర్శించారు. విదేశాలకు బొగ్గు సరఫరా చేసేది, బొగ్గు రవాణా చేసే ఓడరేవులు అదానీవేనని, ఇప్పుడు తాజాగా స్మార్ట్ మీటర్లు తయారు చేసే కంపెనీని అదానీ ప్రారంభించారని తెలిపారు. ఇలా విద్యుత్ రంగం మొత్తాన్ని అదానీ, కార్పొరేట్ల గుప్పెట్లోకి వెళ్ళేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా హిందూజా సంస్థకు రూ.1200 కోట్లను అప్పనంగా చెల్లించారన్నారు. ధర్నా అనంతరం ఇన్‌ఛార్జ్ డిఇకి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దువ్వా శేషబాబ్జి, కెఎస్ శ్రీనివాస్, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, పలివెల వీరబాబు, సిహెచ్.రమణి, మలకా రమణ, కె.వీరబాబు, కె.సింహాచలం, టి.రాజా, పి.రామకృష్ణ, కె.సత్తిరాజు, టి.ఈశ్వరరావు, వి.రాజబాబు, సిహెచ్ విజయకుమార్, సురేష్, ఎ.ఏడుకొండలు, భూలక్ష్మి, చైతన్య రెడ్డి, రాణి పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక విద్యుత్ శాఖ ఎఇ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపిందన్నారు. ఎన్నికల ముందు ఈ భారాలను వ్యతిరేకించిన చంద్రబాబు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నాణ్యమైన కరెంటును అందించడంతోపాటు కరెంటు ఛార్జీలు పెంచబోమని చెప్పారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంధన సర్దుబాటు పేరుతో భారాలు వేయడం తగదన్నారు. అనంతరం ఎఇకి వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కేదారి నాగు, సిరపరపు శ్రీనివాస్, గడిగట్ల సత్తిబాబు, క్రాంతి కుమార్, వడ్డి సత్యనారాయణ, రమణ, సిరపరపు మరిడియ్య, డి సత్యనారాయణ, కృష్ణ, వీర్రాజు, అప్పన్న, పెంటయ్య, నరసింహమూర్తి, విశ్వనాథం పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కరణం ప్రసాదరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్యాయంగా ప్రజలపై విద్యుత్ భారాలు మోపిందని, చంద్రబాబు ఎన్నికల సందర్భంగా తీవ్రంగా విమర్శించి నాడు అధికారంలోకి వస్తే ప్రజలపై విద్యుత్ భారాలు వేయడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. తక్షణమే ట్రూ అప్ ఛార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇఇ ప్రభాకర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కరణం గోవిందరాజు, విపర్తి కొండలరావు, బాలం శ్రీనివాస్, బాలం హరిబాబు, సురేష్, వీరబాబు, పవన్, కరణం ఏడుకొండలు పాల్గొన్నారు.

సామర్లకోటలో ట్రాన్స్‌కో ఇఇకి వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

పెద్దాపురంలో ధర్నా చేస్తున్న సిపిఎం శ్రేణులు

## అమ్మ హాస్పిటల్స్ నిర్వహణ భేష్

తనిఖీల్లో డిప్యూటీ డిఎంహెచ్ఒ సరిత, ఇతరులు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

గత 20 సంవత్సరాలుగా ఏలేశ్వరంలో సేవలు అందిస్తున్న అమ్మ హాస్పిటల్స్ నిర్వహణ సేవలు బాగున్నాయని డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ పి.సరిత అన్నారు. శుక్రవారం అమ్మ హాస్పిటల్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సరిత మాట్లాడుతూ పిసిఎన్‌డి యాక్ట్‌లో భాగంగా ఆకస్మిక తనిఖీ నిర్వహించామన్నారు. అమ్మ హాస్పిటల్స్ స్కానింగ్ విభాగం, రికార్డుల నిర్వహణ క్షుణ్ణంగా పరిశీలించి ఆన్‌లైన్ అప్లోడ్ చేసే ఫారం ఎఫ్ సంబంధించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అమ్మ హాస్పిటల్స్ యాజమాన్యం యాడింగ్ ఆప్ మెషిన్‌కి అప్లై చేయడం జరిగిందన్నారు. ఈ ప్రపోజల్‌ను సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్, డిస్ట్రిక్ట్ లెవెల్లో అప్‌లోడ్ చేయించి యాజమాన్యానికి సంబంధించిన పత్రాలను త్వరలోనే అందజేస్తామన్నారు. ఈ తనిఖీల్లో జె.అన్నవరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీలక్ష్మి, అమ్మ హాస్పిటల్ డాక్టర్ మాధురి పాల్గొన్నారు.

## కార్టూ'నిజం'

సముద్రపు కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

## గృహాలు కోల్పోయిన బాధితులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఉప్పాడ సముద్ర తీర పరిసర ప్రాంతాల్లో సముద్రపు కోతకు గృహాలు కోల్పోయిన బాధితులను ఆదుకోవాలని ఎపి మత్స్యకార, మత్స్య కార్మిక సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం సంఘం నాయకులు, కెవిపిఎస్ నాయకులు సూరాడ పేట, మాయా పట్నం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పాడ ప్రాంతంలో తుఫాను ప్రభావంతో మత్స్యకార కుటుంబాలకు చెందిన గృహాలు నేలమట్టం అవుతున్నాయని అన్నారు. సంబంధిత బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తుపాను సందర్భంగా సముద్రంలో వేటకు వెళ్లకుండా ఇంటి వద్ద ఉన్న మత్స్యకారులని ఆదుకోవాలని, వేట నిషేధ సమయంలో ఇవ్వాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు యు.సత్యనారాయణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.సింహాచలం పాల్గొన్నారు.

ముంపు నీటిలో మండల పరిషత్ కార్యాలయం

## వీడని ముంపు సమస్య

ప్రజాశక్తి - కరప

స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని ముంపు సమస్య వీడటం లేదు. శుక్రవారం తెల్లవారుజాము నుంచి కురిసిన వర్షానికి కార్యాలయం వర్షపు నీటితో నిండిపోయింది. చిన్నపాటిగా కురిసిన వర్షం సైతం చుట్టుపక్కల నుంచి కార్యాలయంలోకి చేరుతోంది. కార్యాలయంలోకి వచ్చిన నీటిని సిబ్బంది బకెట్లతో బయటకు తోడుకుని విధులు నిర్వర్తించాల్సిన దుస్థితి తప్పడం లేదని కార్యాలయ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాడ్యుయేట్స్ విద్యార్థులు ఎంఎల్‌సి ఓటర్ నమోదు కోసం ఈ కార్యాలయానికి వెళ్లి ఇచ్చేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం నీరు పోయే మార్గాన్ని కూడా చూపించకపోవడంతో కార్యాలయానికి రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి కార్యాలయ ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా నెహ్రూ పుట్టిన రోజు

పుట్టిన రోజు వేడుకల్లో జ్యోతుల నెహ్రూ

ప్రజాశక్తి - జగ్గంపేట

ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ 74వ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. టిడిపి జిల్లా అధ్యక్షులు, నెహ్రూ తనయుడు జ్యోతుల నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక జెవిఆర్ కాంప్లెక్స్ వద్ద జరిగిన వేడుకలో నియోజకవర్గంలోని 4 మండలాలకు చెందిన టిడిపి శ్రేణులు పాల్గొన్నాయి. గండేపల్లి మండల టిడిపి అధ్యక్షుడు పోతుల మోహనరావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా జగ్గంపేటకు చేరుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు నెహ్రూకి వెండి కిరీటాన్ని బహూకరించారు. నెహ్రూకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంఎల్ఎలు వరుపుల సత్యప్రభ, పంతం నానాజీ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎంఎల్ఎ వరుపుల సుబ్బారావు, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, మాజీ ఎంఎల్‌సిలు రెడ్డి సుబ్రమణ్యం, చైతన్య రాజు, టిడిపి నాయకులు గన్ని కృష్ణ, కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షుడు చదరం చంటిబాబు, నిమ్మకాయల రంగనాగ్, రాజా సూరిబాబురాజు, సాయిబాబారాజు, పాలకుర్తి శ్రీనివాస చార్యులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని తిప్పరాజపురం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో రూ.11 లక్షలతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ యాళ్ల మాణిక్యాంబ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి పాలనలో పంచాయతీలకు వచ్చిన నిధులను దారి మళ్లించి పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వంలో గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సూర్యప్రకాష్, స్థానిక కూటమి నాయకులు వరప్రసాద్, పంచాయతీ కార్యవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

# నేరాలు ఘోరాలు

## హత్యాయత్నం కేసుల్లో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి - పిఠాపురం, యు.కొత్తపల్లి

హత్యాయత్నం కేసుల్లో నిందితులను అరెస్టు చేసినట్లు సిఐ జి.శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 16న అన్నదమ్ములు మేడిశెట్టి రామకృష్ణ, మేడిశెట్టి బాబి తాగొచ్చి దిగారు. తగాదాను నిలువరిచేందుకు .పసుపులేటి శ్రీనివాసరావు ప్రయత్నించాడు. తన అన్నకు అండగా నిలిచాడనే అనుమానంతో శ్రీనివాసరావుపై మేడిశెట్టి రామకృష్ణ కత్తితో దాడికి ప్రయత్నించాడు. అతని దాడి నుంచి తప్పించుకోవడంతో అతని ద్విచక్ర వాహనంపై పెట్రోల్ పోసి నిప్పు అంటించి పరారయ్యారు. ఈ సంఘటనపై వచ్చిన ఫిర్యాదుపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. శుక్రవారం అతని ఇంటి వద్దే ముద్దాయి రామకృష్ణను అరెస్టు చేసినట్లు ఎస్ఐ మణికుమార్ తెలిపారు. యు.కొత్తపల్లి మండలంలో నమోదు అయిన హత్యాయత్నం కేసులో మండలంలోని మూలపేట గ్రామం ప్రకాష్ నగర్‌కు చెందిన తండ్రి కొడుకులు ఆవాల మణికంత, లోవరాజులను అరెస్టు చేసినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు. మేడిపోయిన తాతయ్యను మణికంత, తండ్రి లోవరాజు కత్తితో హత్యాయత్నం పాల్పడిన సంఘటనపై కేసు నమోదు చేసి ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు సిఐ తెలిపారు.

## కెనాల్ రోడ్డులో ట్రాక్టర్ బోల్తా

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట - వేట్లపాలెం కెనాల్ రోడ్డులో శుక్రవారం ఒక ట్రాక్టర్ బోల్తా పడింది. తవుడు లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ గుంతల్లో పడి తిరగబడింది. ఈ ప్రమాద సంఘటనలో ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - గోపాలపురం

అప్పుల బాధ తాళలేక ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన గోపాలపురంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...గోపాలపురం బీసీ కాలనీకి చెందిన షేక్ షకీర్ (29) రెండు నెలల కితం ఫైనాన్స్ ద్వారా ఒక లారీని కొనుగోలు చేశాడు. దీంతో ఆర్థిక ఇబ్బందులతో గురువారం సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో ఇంటి లోపల తలుపులు వేసి పడుకున్నాడు. దీంతో అతని భార్య తలుపులు కొట్టగా తలుపులు ఎంతకి తీయకపోవడంతో ఇంటి కిటికీ ద్వారా చూడగా ఉరి వేసుకున్నట్లు తెలిపారు. దీంతో చుట్టుపక్కల వారి సహాయంతో హుటాహుటిన గోపాలపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. భార్య షేక్ ముబినా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు.

## వేర్వేరు చోట్ల ఇద్దరి ఆత్మహత్య

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండల పరిధిలోని రావూరుపాడు, బల్లిపాడు గ్రామాల్లో ఇద్దరు వివిధ కారణాలతో ఆత్మహత్య చేసుకున్నారని తాళ్లపూడి ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. రావూరుపాడు గ్రామానికి చెందిన పుప్పాల హర్ష గణపతి (32) భార్యతో గొడవపడి గురువారం బ్లేడుతో పీక కోసుకోవడంతో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడని ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. అలాగే బల్లిపాడు గ్రామానికి చెందిన కొడమంచిలి అబ్రహం (53) అప్పుల బాధతో ఈ నెల 12న మద్యంతోపాటు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడని ఆసుపత్రి వర్గాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో ఇద్దరి దుర్మరణం

ప్రజాశక్తి - ముమ్మిడివరం, ఉప్పలగుప్తం

ముమ్మిడిరం మండలంలోని ఠానేలంక గ్రామానికి చెందిన సుందరపల్లి నాగ వెంకట శేషాద్రి(50) తన ఇంట్లో ఫ్రిడ్జ్‌కు మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో అపస్మారక స్థితికిలోకి చేరుకున్న అతనిని ముమ్మిడివరంలో ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అతనిని వైద్యులు పరీక్షించి అప్పటికే మరణించినట్లు ధృవీకరించారు. శేషాద్రికి భార్య ఆదిలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే పి.గన్నవరం మండలం మొండెపులంకకు చెందిన కొప్పాడి నాగరాజు(29) ఉప్పలగుప్తం మండలంలోని చల్లపల్లి పంచాయతీ వాసాలతిప్పలో తన అత్తవారి ఇంటికి వచ్చాడు. అతను గురువారం ఇంటిలోని ఫ్రిడ్జ్ బాగు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. నాగరాజును అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు తెలిపారు. నాగరాజుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. నాగరాజు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ సిహెచ్.రాజేష్ తెలిపారు.


ఎంపీని సత్కరిస్తున్న సత్తిబాబు

## కాంగ్రెస్ నాయకులను కలిసిన సత్తిబాబు

ప్రజాశక్తి - యానాం రూరల్

పుదుచ్చేరి పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.వైదిలింగం, ఎంఎల్ఎ వైద్యనాథన్‌లను స్థానిక కాంగ్రెస్ నాయకుడు మల్లాడి సత్తిబాబు శుక్రవారం పుదుచ్చేరిలో కలిశారు. ఈ సందర్భంగా మల్లాడి సత్తిబాబు మాట్లాడుతూ ఒఎన్‌జిసి నుంచి మత్స్యకారులకు రావలసిన పరిహారం దీపావళికి ముందుగానే చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరినట్లు తెలిపారు.నీ పర్యటనలో మల్లాడి బీరాస్వామి, వేపాటి వెంకటేశ్వర్లు, కాటూరి చౌదరి, గణేష్ పాల్గొన్నారు.

## మల్లాడిని కలిసిన జెఇ

ప్రజాశక్తి - యానాం రూరల్

స్థానిక గోపాల్ నగర్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో జెఇ ఒఎన్ఎంగా సేవలందించిన లంక నక్షత్రం యానాం విద్యుత్ శాఖకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావును తన స్వగృహంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లంక నక్షత్రం మల్లాడి కృష్ణారావును ఘనంగా సత్కరించారు.

# కూటమి పాలనలో అభివృద్ధికి పెద్దపీట

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నదని ఎంఎల్ఎ పంతం నానాజీ అన్నారు. శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గంగనాపల్లి, వీడీగ, ఇంద్రపాలెం గ్రామాల్లో రూ.2.10 కోట్లతో సిసి రోడ్లు, డ్రెయినేజీలు, లింక్ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 22న నిర్వహించిన గ్రామసభలో ప్రజల నుంచి వచ్చిన ప్రతిపాదనల మేరకు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కరప మండల టిడిపి అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు, గంగనాపల్లి సర్పంచ్ గీసాల మహలక్ష్మి, ఎంపిడిఒ పసుపులేటి సతీష్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, గోవిందరాజులు, శివ ప్రసాద్, కూటమి నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, పెంకె శ్రీనివాస బాబా, శిరంగి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ పంతం నానాజీ

# వక్తృత్వ పోటీల్లో బచ్చు విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - సామర్లకోట

జిల్లాస్థాయి వక్తృత్వ పోటీల్లో స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థినులు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచారని హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కాకినాడ ఎపిఎస్‌పి జడ్‌పి హైస్కూల్ ప్లేస్‌లో 'వన్ ఇండియా వన్ నేషన్' అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో తమ స్కూల్ విద్యార్థునులు వివిడి చాందినీ, టి.హరిణి సాయిలక్ష్మి అత్యంత ప్రతిభ కనబరచి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ఉత్తమ ప్రతిభను చాటిన విద్యార్థులను ఇన్‌ఛార్జ్ డిప్యూటీ డిఇఒ కెవివి.సత్యనారాయణ, ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య, హెచ్‌ఎం సాయిరామకృష్ణ, ఎస్ఎంసి ఛైర్మన్ అక్కిన చక్రధర్, ఉపాధ్యాయులు అభినందించారు.

డిబేట్‌లో ప్రథమస్థానం సాధించిన విద్యార్థినులు

## వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి - కాకినాడ

వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ షాన్ మోహన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అడల్ట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అండర్‌స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ ఉల్లాస్ పథకంపై కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కన్వర్జెన్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యులైన వయోజనులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్ పథకాన్ని రూపొందించిందని చెప్పారు. జిల్లాలోని పది మండలాల్లో 6,806 మంది నిరక్షరాస్యులను గుర్తించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే నైట్ వాచ్‌మెన్, తదితరులపై దృష్టి సారించాలన్నారు. ఈ నెల 25వ తేదీన జరగనున్న స్టేట్ లెవెల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు సెర్ప్ నుంచి ఇద్దరు రిసోర్స్ పర్సన్స్ ఎంపిక చేస్తామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ భావన, అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి పి.పోసయ్య, డిఆర్‌డిఎ పీడీ శ్రీరమణి, డిఇఒ రమేష్, డిపిఒ రవికుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జున, ఐసిడిఎస్ పీడీ కె.ప్రవీణ పాల్గొన్నారు.

## జిమ్నాస్టిక్స్ పోటీలో పల్లవికి ద్వితీయ స్థానం

ప్రజాశక్తి - పెద్దాపురం

మన్యం పల్లవి

గుంటూరు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈనెల 17, 18 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ ఛాంపియన్షిప్-2024 పోటీల్లో పెద్దాపురం మండలం రాయభూపాలపట్నంకు చెందిన మన్యం పల్లవి ద్వితీయ స్థానం సాధించింది. అండర్-10 విభాగంలో ఫ్లోర్, బీమ్ రెండు విభాగాల్లో పాల్గొన్న పల్లవి రెండింటిలోనూ ద్వితీయ స్థానం సాధించింది. కాకినాడ జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం, జిమ్నాస్టిక్స్ హాలులో కోచ్ సురేష్ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలుగా శిక్షణ పొందుతున్న పల్లవి ఇప్పటికే అనేక పోటీల్లో పాల్గొని అనేక బహుమతులు గెలుచుకుంది. పోటీపడిన ప్రతిసారి ఉన్నత ప్రతిభతో విజయాలు సాధిస్తుంది.

## సమస్యల పరిష్కారానికి స్నేహ హస్తం

ప్రజాశక్తి - సామర్లకోట

రైల్వే ఉద్యోగుల సమస్యలు పని ప్రదేశంలోనే పరిష్కరించేందుకు రైల్వే శాఖ 'స్నేహ హస్తం' అవుట్ రీచ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఆనంద్ కట్టా అన్నారు. శుక్రవారం స్థానిక రైల్వే కమ్యూనిటీ హాల్లో స్నేహ హస్తం ఔట్‌రీచ్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే ఉద్యోగులు, రైల్వే పెన్షనర్ల ఫిర్యాదులను పని ప్రదేశంలో పరిష్కరించడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ శిబిరంలో 150 కంటే ఎక్కువ ఫిర్యాదులు నమోదు అయినట్లు ఆయన చెప్పారు. ఈ శిబిరంలో రైల్వే అధికారులు రమేష్, యూనియన్ నాయకులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## గుంతలమయంగా సుంకరపాలెం జంక్షన్

ప్రజాశక్తి - తాళ్లరేవు రూరల్

చెరువును తలపిస్తున్న సుంకరపాలెం జంక్షన్

నిత్యం రద్దీగా ఉండే సుంకరపాలెం-ఇంజరం వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. సుంకరపాలెం జంక్షన్‌లో ఉన్న ఆర్ అండ్ బి రహదారి చెరువులను తలపిస్తోంది. ఆ రహదారిపై ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. కూటమి ప్రభుత్వ పాలనలోనైనా రోడ్లకు మరమ్మతులు చేపడతారని ఆశించిన ప్రజలకు నిరాశ తప్పడం లేదు. అటు ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంపై తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఆవేదనకు లోనౌతున్నారు. రోడ్డుపై ఉన్న గుంతల వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గుంతలను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

## 20న ఉచిత మెగా మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి - కరప

మండలంలోని వేళంగిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీనివాసా నర్సింగ్ హోం ఆవరణలో ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఈనెల 20వ తేదీన నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ ప్రతినిధి డాక్టర్ బోండా వెంకన్నరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ నిర్వహిస్తామన్నారు. కావున ఈ అవకాశాన్ని వేళంగి పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అవార్డు అందుకుంటున్న కళ్యాణి

## సామర్లకోట రైల్వేస్టేషన్‌కు పురస్కారం

ప్రజాశక్తి - సామర్లకోట

ఇటీవల నిర్వహించిన స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలకు రైల్వే శాఖ సామర్లకోట రైల్వే స్టేషన్‌కు అవార్డును అందజేసింది. ఈ మేరకు రైల్వే డిఆర్ఎం చేతులమీదుగా విజయవాడలో ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను శుక్రవారం స్థానిక స్టేషన్ చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ కళ్యాణి అందుకున్నారు.


### పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, కాకరపర్రు గ్రామమునకు చెందిన కంకిపాటి రాజా, S/o. పౌలు అను నాకు పాస్‌పోర్టు నెం. X0627810 పాస్‌పోర్టు కలదు. నేను మోటర్ సైకిల్‌పై జిరాక్స్ నిమిత్తం మా ఇంటి దగ్గర నుండి ది.06-04-2024వ తేదీన మెయిన్‌రోడ్డుకు వెళ్తుతుండగా పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు, ఫోన్ నెంబరుకు అందజేయగలరు.

అడ్రస్: కంకిపాటి రాజా
S/o. పౌలు, డోర్ నెం. 5-114/ఎ,
రామాలయం వీధి, కాకరపర్రు గ్రామం,
పెరవలి మండలం, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 72079 81912
93478 49660



మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం

**IA NO 504/2024 IN OS.NO19/2022**

Naramaneni Sunil Kumar
...Petitioner/ Plaintiff
And
1. Kondepudi Ramana, W/o late Raju, Hindu, aged 54 years, R/o D No 5-69, Raghuavendra Nagar, Bommuru, Rajamahendravaram Rural.E.G.Dt.,A.P
2. Kondepudi Prasad Kumar, S/o late Raju, Hindu, aged 36 years, R/o D No 5-69, Raghuavendra Nagar, Bommuru, Rajamahendravaram Rural.E.G.Dt.,A.P
1,2...Respondents/ Defendants

పై నంబరు పిటీషన్‌లో 1,2, రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్య పూర్వకంగా తిరస్కరించు చున్నారు. కావున ది.22-10-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పి.మదన్‌మోహనరావు
రాజమండ్రి అడ్వకేట్,రాజమండ్రి
16-10-2024 9390272171



నోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్) పాలకొల్లు
ఓ.ఎస్.నెం. 130/2022

బిట్వీన్:
చేగొండి చింతారావు ...వాది
మరియు
లుటుకుర్తి అనంత పద్మనాగ్ ...ప్రతివాది

టు: లుటుకుర్తి అనంత పద్మనాగ్, తండ్రి: అర్జునరావు, కటారులంక (కె.ముంజవరం), పి.గన్నవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో ప్రోమిస్సరి నోటు బాకీ నిమిత్తం వాది దావా దాఖలు చేయగా, శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు అనేక పర్యాయములు దావా సమన్లు జారీ చేసియున్నప్పటికీ మీరు సదరు సమన్లు తీసుకోకుండా ఉద్దేశ్య పూర్వకంగా దాట వేయుచున్నందున సదరు దావాలో మీ హాజరు కొరకు ది.04-11-2024 సం॥రం తేదీకి వాయిదా వేసియున్నారు. గాన సదరు వాయిదా తేదీ ది.04-11-2024 ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ సంజాయిషీ తెలియపరుచు కొనవలెను. అట్లు హాజరు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ఈ ప్రకటన ఇవ్వడమైనది)

అడ్డాల తులసి వీర దాసు
పాలకొల్లు, జి.సత్యశ్రీ
18-10-24. అడ్వకేట్స్, పాలకొల్లు.



**Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada**
**A.A.C.F. No. 147/2023**

*Between:*
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ...*Disputant*
AND
Kotine Naresh and Others ...*Opponents*

***Opp-1:*** Kotine Naresh, S/o. Venkata Ramana, Hindu, aged 40 yrs, Civil Contractor & Business, R/o. D.No. 14-20-59/B, Plot No. 148, Shivaji Nagar, Borabanda, Hyderabad.

***Opp-2:*** Denduluri Suri Babu, S/o. Rama Krishna, Hindu, aged 40 yrs, Contract Business, R/o. D.no. 3-9, Patha Pattiseema, Near Panchayati , Pattiseema, W.G.Dt.,

***Opp-3:*** Akoju Ganga Prasad, S/o. Veeracharyulu, Hindu, aged 43 yrs, Private Finance Business, R/o. D.No. 15-7-14/1, Alluri vari Street, Kovvuru. ...*Opponents*

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.3,19,264/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 టు 3 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

**BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS**
KAKINADA



**Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada**
**A.A.C.F. No. 113/2022**

*Between:*
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ...*Disputant*
AND
Kothalanka Uma Bharathi and Others ...*Opponents*

***Opp-1:*** Kothalanka Uma Bharathi, W/o. Kumara Swamy, Hindu, aged 29 yrs, Private School Teacher, R/o. D.No. 3-47, High School Street, Mogalthuru.

***Opp-2:*** Nagumalla Buchi Srinivas, S/o. Krishna Murthy, Hindu, aged 36 yrs, Associate of S.B.I., Mahendrawada, R/o. D.No. 1-5, Main Road, Rajupalem.

***Opp-3:*** Mudragala Arjuna Rao, S/o. Palla Rao, Hindu, aged 36 yrs, Sub Inspector of Police, Emp. Code: 2580, Finger Prints Unit, CID, DPO, Kakinada, R/o. D.No. 2-117/3, Repuru, Kakinada.

***Opp-4:*** Chavali Sri Venkata Naganjaneya Sravana Kumar, S/o. Malleswara Rao, Hindu, aged 38 yrs, Assistant Manager, Union Bank of India, Dwarapudi, R/o. D.No. 1-64, Chodavaram, Ramachandrapuram. ...*Opponents*

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.4,53,858/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 టు 4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

**BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS**
KAKINADA



**Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada**
**A.A.C.F. No. 17/2022**

*Between:*
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ...*Disputant*
AND
Ruparam Mali and Others ...*Opponents*

***Opp-1:*** Ruparam Mali, S/o. Mulaji Mali, Hindu, aged 43 yrs, Sethrapal Chemical Agencies, R/o. D.No. 86/2/15/21, F.No. 303, Satyarama Apartments, Pragathi Marg, J.N.Road, Rajamahendravaram.

***Opp-2:*** Sukhi Gehlot, W/o. Rupa Ram Mali, Hindu, aged 42 yrs, Sethrapal Chemical Agencies Business, R/o. D.no. 86/2/15/21, F.No. 303, Satyarama Apartments, Pragathi Marg, J.N.Road, Rajamahendravaram.

***Opp-3:*** Kurella Venkata Dora Babu, S/o. Venkata Subba Rao, Hindu, aged 46 yrs, Sri Sai Tripura Tyres, Business, R/o. D.no. 1-59, Main Road, Matsyapuri palem, Veeravasaram, W.G.Dt., ...*Opponents*

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.5,94,967/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 టు 3 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

**BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS**
KAKINADA



**Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada**
**A.A.C.F. No. 117/2022**

*Between:*
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ...*Disputant*
AND
Kshtri Srinivas Singh and Others ...*Opponents*

***Opp-1:*** Kshtri Srinivas Singh, S/o. K.Ranga Ram Singh, Hindu, aged 54 yrs, Business, Scalpur Works, Mallayapeta, Rajamahendravaram, R/o. D.No. 8-182, Industrial Colony, Mallayapeta, Rajamahendravaram.

***Opp-2:*** P.Siva Soma Raju, S/o. P.Lakshmana Rao, Hindu, aged 34 yrs, Business, Scalpur Works, Mallayapeta, Rajamahendravaram, R/o. D.No. 1-153, Devangula Street, Katheru, Rajamahendravaram. ...*Opponents*

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.25,226/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 మరియు 2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

**BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS**
KAKINADA



**Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada**
**A.A.C.F. No. 52/2023**

*Between:*
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ...*Disputant*
AND
Undamatla Narasimha Murthy and Others ...*Opponents*

***Opp-2:*** Singamsetti Naga Rama Kumar, S/o. Suryanarayana, Hindu, aged 50 yrs, Cable Net Works, Kadiyam, R/o. D.No. 9-68/1, Ramalayam Veedhi, Kadiyapulanka.

***Opp-3:*** Borusu Veera Venkata Subrahmanyam, S/o. Suryanarayana Murthy, Hindu, aged 40 yrs, Dhanalakshmi Nursery, R/o. D.No. 7-16, Borusu vari Street, Kadiyapulanka.

***Opp-4:*** Rambha Mohan Murali, S/o. Srinivasa Rao, Hindu, aged 37 yrs, Karnataka Bank Ltd., Asst. Branch Manager, Scale 1, Grade:1, PF No. 6733, Employee ID: 6733, Danavaipeta, Rajamahendravaram, R/o. D.No. 86-26-10/12, V.L.Puram, Rajamahendravaram. ...*Opponents*

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.12,47,275/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2 టు 4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

**BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS**
KAKINADA



**Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada**
**A.A.C.F. No. 70/2024**

*Between:*
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ...*Disputant*
AND
Kondepati Sri Rama Murthy and Others ...*Opponents*

***Opp-1:*** Kondepati Sri Rama Murthy, S/o. K.Bapuneedu, Hindu, aged 49 yrs, Contractor & Real Estate, R/o. D.No. 3-14, Old Bank Street, Purushothapalli, W.G.Dt.,

***Opp-2:*** Kondepati Aruna Kumari, W/o. K.Sri Rama Murthy, Hindu, aged 46 yrs, Real Estate, R/o. D.No. 3-14, Old Bank Street, Purushothapalli, W.G.Dt.,

***Opp-3:*** Chodisetti Trimurthulu, S/o. Appa Rao, Hindu, aged 59 yrs, Assistant Executive Engineer, Panchayati Raj Department, P.R.I. Sub Division, CFMS ID. No. 1464263, HRMS ID. No. 0340606, Desg: Mandal Engineering Officer, M.D.O. Office, Kovvur, R/o. D.No. 2-60-22/1, Sai Krishna Nagar, Rajamahendravaram. ...*Opponents*

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.9,01,464/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 టు 3 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

**BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS**
KAKINADA



**Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada**
**A.A.C.F. No. 20/2024**

*Between:*
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ...*Disputant*
AND
Anaparthi Veeranna Chowdary and Others ...*Opponents*

***Opp-2:*** Montrose Waring, S/o. R.N.Waring, Christian, aged 55 yrs, J.E.E., in Y.I. Division, Dowleswaram, R/o. D.No. E-15th Floor, Near Sai Baba Temple, Visakhapatnam.

***Opp-3:*** Anaparthi Rama Krishna, S/o. Venkata Rao, Hindu, aged 53 ys, Junior Assistant, Water Resources Emp ID No: 14378995, GPF No: 63364/PW, R/o. D.No. 3-132, Near Railway Gate, Tadepalli, Guntur District.

***Opp-5:*** Munukutla Siva Bhaskar, C/o. M.V.S.P.S.Ramanjaneya Sarma, Hindu, aged 47 yrs, Senior Assistant, O/o. Civil Surgeon Specialist in Community Health Center, Narasapuram, W.G.Dt.,

***Opp-6:*** Ventrapragada Adi Narayana Murthy, S/o. Ramalingeswara Rao, Hindu, aged 49 yrs, Business Express Loans Manager, R/o. D.No. 12-22-44, G1, Jogas Enclave, Beside Andhra Bank, Aryapuram, Rajamahendravaram. ...*Opponents*

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.10,65,692/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.2, 3, 5, 6 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

**BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS**
KAKINADA



**Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada**
**A.A.C.F. No. 146/2023**

*Between:*
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ...*Disputant*
AND
Shaik Nagnoor Basha and Others ...*Opponents*

***Opp-3:*** Challapudi Sai Babu, S/o. Krishna Murthy, Hindu, aged 36 yrs, Luskar, Water and Resource Department, Emp. ID No: 13478548, Vasista Sub Division, Irrigation Dept., GPF No: 122209867, Razole, R/o. D.No. 2-84, Chinta vari peta, Udumudi, E.G.Dt.,

***Opp-4:*** Busi Veera Venkata Satya Reddy, S/o. Arjuna Rao, Hindu, aged 47 yrs, Record Assistant, Municipal School, Emp. ID No: 14378019, Dept: School Education Department, GPF No: 102009192, R/o. D.No. 20-1028, BSR Colony, Gowleswaram. ...*Opponents*

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.7,51,679/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.3 మరియు 4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

**BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS**
KAKINADA



**Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada**
**A.A.C.F. No. 74/2024**

*Between:*
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ...*Disputant*
AND
Kondepati Aruna Kumari and Others ...*Opponents*

***Opp-1:*** Kondepati Aruna Kumari, W/o. K.Sri Rama Murthy, Hindu, aged 46 yrs, Mithra Construction Works, R/o. D.No. 3-14, Old Bank Street, Purushothapalli, W.G.Dt.,

***Opp-2:*** Kondepati Sri Rama Murthy, S/o. K.Bapineedu, Hindu, aged 48 yrs, Mithra Construction Works, R/o. D.No. 3-14, Old Bank Street, Purushothapalli, W.G.Dt.,

***Opp-3:*** Chodisetti Trimurthulu, S/o. Appa Rao, Hindu, aged 59 yrs, Assistant Executive Engineer, Govt. of Panchayati, CFMS ID No: 14064263, HRMS ID No. 0340606, PRI Sub Division, Kovvur, W.G.Dt.,

***Opp-4:*** Kondepati Venkata Subramanyeswara Rao, C/o. Bapineedu, Vizag Speciality Hospital, General Manager Nursing Superintendent, Location: Ariilova, Vizag, Dept: Operations, Emp Code: 600278, R/o. D.No. 33-14-309, Main Road, Allipuram, Opp. Ramalayam, Visakhapatnam. ...*Opponents*

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.6,80,951/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 టు 4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

**BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS**
KAKINADA



**Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada**
**A.A.C.F. No. 118/2022**

*Between:*
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ...*Disputant*
AND
Abbireddy Naga Lakshmi and Others ...*Opponents*

***Opp-1:*** Abbireddy Naga Lakshmi, W/o. Mani Raghav, Hindu, aged 33 yrs, House wife, R/o. D.No. 24-4-2/2, Weavers Colony, Rajamahendravaram.

***Opp-2:*** Abbireddy Mani Raghav, S/o. Venkateswara Rao, Hindu, aged 44 yrs, Building and Constructions, R/o. D.No. 23-15-4/5, Subhash Nagar, Rajamahendravaram.

***Opp-3:*** Alugolu Vasu, S/o. Suryanarayana, Hindu, aged 35 yrs, Office Subordinate, Emp ID No. 0427246, Water Resource Department, Dowlaiswaram, R/o. D.No. 37-133-1, Innispeta, Rajamahendravaram.

***Opp-4:*** Bula Rajesh, S/o. Subba Rao, Hindu, aged 34 yrs, Hostel Welfare Officer, Comati Assistant Hostel Welfare Department, S.W.Integrated Boys Hostel, Emp. ID No: 0354295, Dowlaiswaram. ...*Opponents*

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.1,76,021/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 టు 4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

**BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS**
KAKINADA



**Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada**
**A.A.C.F. No. 22/2024**

*Between:*
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-1 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ...*Disputant*
AND
Karuturi Sailaja and Others ...*Opponents*

***Opp-1:*** Karuturi Sailaja, W/o. Veera Venkata Srinivasa Rao, Hindu, aged 49 yrs, R/o. D.no. 16-2-15, Sri Ram Nagar, Rajamahendravaram.

***Opp-2:*** Ayyagari Sai Sankara Vikranth, S/o. Sri Rama Krishna Parama Hamsa Sarma, Hindu, aged 43 yrs, A.P.E.P.D.C.L., Emp. ID 1074050, Desg: Tester Gr-2, Location: M&P Divn-RJY, Office: SD/Ht Meters I, GPF No. UAN-100071169230, R/o. D.No. 1-926, Murali Konda, Bommuru, Rajamahendravaram Rural.

***Opp-4:*** Komali Satyanarayana, S/o. Suryanarayana, Hindu, aged 52 yrs, Contract Works, R/o. D.No. 16-2-15/1/1, Sri Ram Nagar, Rajamahendravaram. ...*Opponents*

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.1,13,500/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.1, 2 మరియు 4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

**BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS**
KAKINADA



**Before the Honourable Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada**
**A.A.C.F. No. 72/2024**

*Between:*
M/s. Shriram Chits (India) Private Limited, Rajamahendravaram-2 Branch, Rep. by its Senior Manager cum G.P.A. Holder M.S.Sambasiva Rao ...*Disputant*
AND
Rakurthi Lokesh and Others ...*Opponents*

***Opp-1:*** Rakurthi Lokesh, S/o. Senivas, Hindu, aged 25 yrs, Programmer Analyst, Cognizant Technology Solutions India Private Limited, Associate ID 2168719, PF No. TN/MAS/31309/ 1975899, R/o. D.No. 2-69, Akula vari Street, Ballipadu, W.G.Dt.,

***Opp-2:*** D.Rambabu, S/o. Anjaneyulu, Hindu, aged 52 yrs, R/o. D.No. 4-65/C, Ballipadu, W.G.Dt., ...*Opponents*

పై నెంబరు డిస్ప్యూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ.6,40,595/-లు** కొరకు దాఖలు చేసియున్నారు. సదరు డిస్ప్యూట్ నందు అపోనెంట్ నెం.1 మరియు 2 యొక్క హాజరు నిమిత్తం ది. 22-10-2024వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున **ది. 22-10-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

**BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS**
KAKINADA